| కొరింథీ రెండవ పత్రిక | | 2nd Corinthians |
|---|---|---|
| కొరింథీ రెండవ పత్రిక-1వ అధ్యాయము | | 2nd Corinthians 1 |
| దేవుని చిత్తము వలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడైన పౌలును, మన సహోదరుడైన తిమోతియును, కొరింథులో ఉన్న దేవుని సంఘమునకును, అకయ యందంతటనున్న పరిశుద్ధులకందరికిని శుభమని చెప్పి వ్రాయునది. | 1 | Paul, an apostle of Jesus Christ by the will of God, and Timothy our brother, unto the church of God which is at Corinth, with all the saints which are in all Achaia: |
| మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు కృపయు సమాధానమును మీకు కలుగును గాక. | 2 | Grace be to you and peace from God our Father, and from the Lord Jesus Christ. |
| కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియునైన దేవుడు స్తుతింపబడను గాక. | 3 | Blessed be God, even the Father of our Lord Jesus Christ, the Father of mercies, and the God of all comfort; |
| దేవుడు మమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో, ఆ ఆదరణతో యెట్టి శ్రమలలో ఉన్న వారినైనను ఆదరించుటకు శక్తిగలవారమగునట్లు ఆయన మా శ్రమ అంతటిలో మమ్మును అదరించుచున్నాడు. | 4 | Who comforteth us in all our tribulation, that we may be able to comfort them which are in any trouble, by the comfort wherewith we ourselves are comforted of God. |
| క్రీస్తు యొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తు ద్వారా ఆదరణయు మాకు విస్తరించుచున్నది. | 5 | For as the sufferings of Christ abound in us, so our consolation also aboundeth by Christ. |
| మేము శ్రమ పొందినను మీ ఆదరణ కొరకును రక్షణ కొరకును పొందుదుము, మేము ఆదరణ పొందినను మీ ఆదరణ కొరకై పొందుదుము. ఈ ఆదరణ, మేము కూడా పొందుచున్నట్టి ఆ శ్రమలను ఓపికతో సహించుటకు కార్యసాధకమై యున్నది. | 6 | And whether we be afflicted, it is for your consolation and salvation, which is effectual in the enduring of the same sufferings which we also suffer: or whether we be comforted, it is for your consolation and salvation. |
| మీరు శ్రమలలో ఏలాగు పాలివారై యున్నారో, అలాగే ఆదరణలోను పాలివారై యున్నారని ఎరుగుదుము గనుక మిమ్మును గూర్చిన మా నిరీక్షణ స్థిరమైయున్నది. | 7 | And our hope of you is stedfast, knowing, that as ye are partakers of the sufferings, so shall ye be also of the consolation. |
| సహోదరులారా, ఆసియలో మాకు తటస్థించిన శ్రమను గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టములేదు అదేదనగా- మేము బ్రతుకుదుమను నమ్మకము లేక యుండునట్లుగా, మా శక్తికి మించిన అత్యధిక భారము వలన క్రుంగిపోతిమి. | 8 | For we would not, brethren, have you ignorant of our trouble which came to us in Asia, that we were pressed out of measure, above strength, insomuch that we despaired even of life: |
| మరియు మృతులను లేపు దేవుని యందేగాని, మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు మరణ మగుదుము అను నిశ్చయము మా మట్టుకు మాకు కలిగియుండెను: | 9 | But we had the sentence of death in ourselves, that we should not trust in ourselves, but in God which raiseth the dead: |
| ఆయన అట్టి గొప్ప మరణమునుండి మమ్మును తప్పించెను. ఇక ముందుకును తప్పించును. మరియు మా కొరకు ప్రార్థన చేయుటవలన మీరు కూడా సహాయము చేయుచుండగా, ఆయన ఇక ముందుకును మమ్మును తప్పించునని ఆయన యందు నిరీక్షణ గలవారమై యున్నాము. | 10 | Who delivered us from so great a death, and doth deliver: in whom we trust that he will yet deliver us; |
| అందువలన అనేకుల ప్రార్థన ద్వారా, మాకు కలిగిన కృపావరము కొరకు అనేకుల చేత మా విషయమై కృతజ్ఞతాస్తుతులు చెల్లింపబడును. | 11 | Ye also helping together by prayer for us, that for the gift bestowed upon us by the means of many persons thanks may be given by many on our behalf. |
| మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానమునుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను దేవుని కృపనే అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, విశేషముగా మీ యెడలను నడుచుకొంటిమనియు మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే. | 12 | For our rejoicing is this, the testimony of our conscience, that in simplicity and godly sincerity, not with fleshly wisdom, but by the grace of God, we have had our **conversation** in the world, and more abundantly to you-ward. |
| మీరు చదువుకొని పూర్తిగా గ్రహించిన సంగతులు తప్ప, మరేవియు మీకు వ్రాయుటలేదు కడవరకు వీటిని ఒప్పుకొందురని నిరీక్షించుచున్నాము. | 13 | For we write none other things unto you, than what ye read or acknowledge; and I trust ye shall acknowledge even to the **end**; |
| మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దినమందు మీరు మాకేలాగో, ఆలాగే మేము మీకును అతిశయ కారణమై యుందుమని, మీరు కొంతమట్టుకు మమ్మును | 14 | As also ye have acknowledged us in part, that we are your rejoicing, even as ye also are our's in the day of the Lord Jesus. |

| | | |
|---|---|---|
| ఒప్పుకొని యున్నారు. | | |
| మరియు, ఈ నమ్మిక గలవాడనై మీకు రెండవ కృపావరము లభించునట్లు మొదట మీ యొద్దకు వచ్చి మీయొద్ద నుండి మాసిదోనియకు వెళ్ళి, | 15 | And in this confidence I was minded to come unto you before, that ye might have a second benefit; |
| మాసిదోనియ నుండి మరల మీయొద్దకు వచ్చి, మీ చేత యూదయకు సాగనంపబడవలెనని ఉద్దేశించితిని. | 16 | And to pass by you into Macedonia, and to come again out of Macedonia unto you, and of you to be brought on my way toward Judaea. |
| కావున నేనీలాగు ఉద్దేశించి చపలచిత్తుడనుగా నడుచుకొంటినా? అవును అవునని చెప్పుచు, కాదు కాదనునట్లు ప్రవర్తింపవలెనని నా యోచనలను శరీరాను సారముగా యోచించుచున్నానా? | 17 | When I therefore was thus minded, did I use lightness? or the things that I purpose, do I purpose according to the flesh, that with me there should be yea yea, and nay nay? |
| దేవుడు నమ్మదగినవాడు గనుక మేము మీకు చెప్పిన వాక్యము అవునని చెప్పి కాదనునట్టుగా ఉండలేదు. | 18 | But as God is true, our word toward you was not yea and nay. |
| మా చేత అనగా నా చేతను సిల్వాను చేతను తిమోతి చేతను మీలో ప్రకటింపబడిన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు అవునని చెప్పి కాదనువాడై యుండలేదు గాని ఆయన అవునను వాడైయున్నాడు. | 19 | For the Son of God, Jesus Christ, who was preached among you by us, even by me and Silvanus and **Timotheus**, was not yea and nay, but in him was yea. **Acts 19:22, 1st Cor 4:17, 1st Tim 1:2** |
| దేవుని వాగ్దానములు ఎన్నియైనను అవన్నియు క్రీస్తునందు అవుననట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై ఉన్నవి. | 20 | For all the promises of God in him are yea, and in him **Amen**, unto the glory of God by us.**Rev 3:14** |
| మీతో కూడా క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడే. | 21 | Now he which stablisheth us with you in Christ, and hath anointed us, is God: |
| ఆయన మనకు ముద్రవేసి, మన హృదయములలో మనకు ఆత్మ అను సంచకరువును అనుగ్రహించి యున్నాడు. | 22 | Who hath also sealed us, and given the earnest of the Spirit in our hearts. |
| మీయందు కనికరము కలిగినందున నేను మరల కొరింథునకు రాలేదు. నా ప్రాణము తోడు ఇందుకు దేవునిని సాక్షిగా పెట్టుచున్నాను . | 23 | Moreover I call God for a record upon my soul, that to spare you I came not as yet unto Corinth. |
| మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని ఈలాగు చెప్పుట లేదు గాని మీ ఆనందమునకు సహకారులమై యున్నాము విశ్వాసము చేతనే మీరు నిలకడగా ఉన్నారు. | 24 | Not for that we have dominion over your faith, but are helpers of your joy: for by faith ye stand. |